# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 143 గుంటూరు, సోమవారం 02- 02 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు


కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## వికసిత్ భారత్ దిశగా

### బ్యాలెన్స్‌డ్ బడ్జెట్: సీఎం చంద్రబాబు



**క్రైం కౌంటర్ న్యూస్ :** చిత్తూరు, ఫిబ్రవరి 1 : 2047 వికసిత్ భారత్ దిశగా కేంద్ర ప్రభుత్వం ఇవాళ(ఆదివారం) బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ప్రవేశ పెట్టిందని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి కొత్త అవకాశాలు వస్తాయని వివరించారు. ఇది ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్ అని పేర్కొన్నారు. కేంద్ర బడ్జెట్‌ను స్వాగతిస్తున్నానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఆదివారం కుప్పంలో సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.

**యువత సాధికారిత సాధించేలా బడ్జెట్..**

రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింతగా దూకుడుగా వెళ్లేందుకు ఈ బడ్జెట్ సహకరించేలా ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్‌ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించిందని... వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉందని చెప్పుకొచ్చారు. 2047 వికసిత్ భారత్ డెవలప్‌మెంట్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. ఆర్థిక మంత్రి బ్యాలెన్స్‌డ్ బడ్జెట్ ప్రవేశపెట్టారని ప్రశంసించారు. ఏఐతో సహా వివిధ టెక్నాలజీలు, నెక్స్ట్ లెవల్ ఆఫ్ రిఫార్మ్స్‌కు వెళ్తుందని పేర్కొన్నారు.

దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్..

రెన్యువబుల్ ఎనర్జీ, వన్ గ్రిడ్ నేషన్ దిశగా బడ్జెట్ ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. 'స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. హైదరాబాద్–బెంగుళూరు, హైదరాబాద్ – చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఉపయోగం ఉంది. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్లల్లో కవర్ అవుతాయి. బెంగుళూరు – చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ వల్ల పలమనేరు, చిత్తూరు, తదితర ప్రాంతాలు కవర్ అవుతాయి. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీలోని వివిధ ప్రాంతాలను కవర్ చేస్తాయి. హైదరాబాద్, అమరావతి, బెంగుళూ రు, చెన్నై లాంటి నగరాలు అన్ని అనుసంధానం అవుతాయి. డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్లో ఏపీ కూడా ఉంది. అత్యంత విలువైన భార ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపకరించే అవకాశం ఉంది' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

**టెక్స్‌టైల్ సెక్టార్‌కు ఊతం..**

ఐఎస్‌ఎం 2.0 ద్వారా సెమీ కండక్టర్‌కు రూ. 40 వేల కోట్లు పెట్టారు. టెక్స్ టైల్ సెక్టార్‌కు కూడా ఊతమిచ్చారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 'మన రాష్ట్రానికి ఈ అంశం చాలా ఉపకరిస్తుంది. పర్యాటకానికి, హాస్పిటాలిటీకి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. మన రాష్ట్రంలో అరకులో టూరిజం పెరగడానికి దోహదం చేస్తుంది. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు ఊతమిచ్చేలా చర్యలు ఉన్నాయి. డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారు. భారత్.. డేటా సెంటర్ల హబ్‌గా తయారవుతుంది. విశాఖ పట్నానికి గూగుల్‌తో సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌కు ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయి. పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. లాజిస్టిక్స్ రంగానికి ఏపీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కేంద్ర బడ్జెట్‌లో తొలి సారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి గురించి ప్రస్తావించారు' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## అపచారం మహాపాపం



**చిత్తూరు, ఫిబ్రవరి 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎన్‌డీబీబీ నివేదిక ఆధారంగానే తాను తిరుమల గురించి మాట్లాడానని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడువ్యాఖ్యానించారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకే.. గతంలో సిన్సియర్ అధికారి శ్యామలరావును నియమించామని తెలిపారు. తిరుమలలో వైసీపీ హయాంలో మహాపాపం చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం కుప్పంలో సీఎం పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు.

టీటీడీ అక్రమాలపై సిట్ వేశాం..

జగన్ హయాంలో తిరుమలలో అపచారం చేసి తిరిగి తమపైనే ఎదురుదాడి చేస్తున్నారని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. టీటీడీలో జరిగిన అక్రమాలపై సిట్ వేశామని ప్రస్తావించారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకునేందుకు తాను సిట్ వేస్తే.. తిరిగి తననే క్షమాపణలు చెప్పాలని అంటున్నారని ఆగ్రహించారు. తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు. తిరుమల వేంకటేశ్వరుడు తమ కులదైవమని, తాను ఎప్పుడూ సామాన్య భక్తుడిలానే స్వామివారిని దర్శించుకుంటానని చెప్పారు. అన్నీ ఆ భగవంతుడే చూసుకుంటారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## సత్యమే గెలిచింది..



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 01** అమరావతి: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్లీన్ చిట్ ఇచ్చింది. ఈ కేసులో సీఎం చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. ఈ కేసులో చంద్రబాబుకు ఈడీ క్లీన్‌చిట్ ఇవ్వడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. ఆయన నిష్కళంకమైన రాజకీయ ప్రస్థానానికి దక్కిన గొప్ప విజయమిదని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'సత్యం, న్యాయం మీద నిలబడే

2లో

## వికసిత్ భారత్ వైపు ప్రయాణాన్ని వేగవంతం చేసేలా కేంద్ర బడ్జెట్: పవన్ కల్యాణ్

**క్రైం కౌంటర్ న్యూస్ :**అమరావతి, ఫిబ్రవరి 1 ప్రధాని నరేంద్రమోదీ దార్శనిక నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం సమర్పించిన 2026-- 2027 కేంద్ర బడ్జెట్‌ను హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. భారతదేశ ఆర్థిక పునాదులను బలోపేతం చేసే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని.. సంస్కరణల ఆధారిత, యువత – ప్రేరేపిత బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ని తాను హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని తెలిపారు. ఈ బడ్జెట్ వికసిత్ భారత్ వైపు ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. ఉపాధి కల్పన, ఆవిష్కరణ, నగర ఆర్థిక ప్రాంతాలు, హై-స్పీడ్ రైలు కారిడార్లపై ప్రాధాన్యత ప్రాంతాలు, రంగాల్లో వృద్ధిని పున: నిర్మిస్తుందని



2లో


## పసిడి పరుగుకు బ్రేక్

**క్రైం కౌంటర్ న్యూస్ : సాలూరు రూరల్, ఫిబ్రవరి 1:** బంగారం,వెండి ధరలు దిగొస్తున్నాయి. గత నాలుగు రోజులతో పోల్చితే భారీగా తగ్గాయి. ఆదివారం 24 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 34,300 మేర, 22 క్యారెట్ల ధర రూ. 25 వేల వరకు తగ్గింది. వెండి కిలో రూ. 1,23,000 వరకూ తగ్గింది. ఈ ధరలు మరింత తగ్గుతాయా? మళ్లీ పెరుగుతాయా అనే మీమాంసలో వ్యాపారులు, కొనుగోలుదారులు ఉన్నారు. గతేడాది డిసెంబరు నుంచి నిన్నమొన్నటి వరకు పసిడి, వెండి ధరలు పరుగులు పెట్టాయి. దీంతో కొనుగోలుదారులు బెంబేలెత్తిపో యారు. శుభ ముహూర్తాలు వస్తుండడంతో బంగారం ఎలా కొనుగోలు చేయాలో తెలియక తలలు

2లో



## స్కిల్ కేసులో ఈడీ క్లారిటీ..



**అమరావతి, ఫిబ్రవరి 01 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో సీఎం చంద్రబాబు నాయుడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ క్లీన్ చిట్ ఇచ్చింది. రెండు రోజుల క్రితం విశాఖపట్నంలోని కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్‌ను ఈడీ దాఖలు చేసింది. ఈ కేసులో సీఎం చంద్రబాబుకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి సంబంధం లేదని ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కాంట్రాక్ట్‌లో చంద్రబాబు నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారని కేసు నమోదు చేశారు. 2023 సంవత్సరంలో ఈ కేసులో చంద్రబాబును అరెస్ట్ చేసి.. దాదాపు 53 రోజుల పాటు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఉంచింది జగన్ ప్రభుత్వం. అయితే, ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఇప్పటికే ఈ కేసులో చంద్రబాబుకు ఎలాంటి పాత్ర లేదని స్పష్టం చేసి, విజయవాడ ఏసీబీ కోర్టులో కేసును విత్‌డ్రా చేసుకుంది. తాజాగా ఈడీ కూడా తమ దర్యాప్తులో చంద్రబాబు పాత్ర లేదని స్పష్టం చేసింది. ఈ కేసులో మిగతా వ్యక్తుల పాత్రపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఛార్జ్‌షీట్ ఫైల్ చేసింది.

2లో


## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు..

**క్రైం కౌంటర్ న్యూస్ : అమరావతి, ఫిబ్రవరి 1** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై ఏపీ ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఆయన స్థానంలో ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్రకు టీటీడీ ఈవోగా ఫుల్ అడిషనల్ ఛార్జ్ అప్పగిస్తూ కూటమి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించే నెయ్యిలో రసాయనాల మిశ్రమం కలవడంపై సీబీఐ సిట్ అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. ఆనాడు టీటీడీ బోర్డు తీసుకున్న నిర్ణయాలను అనిల్ కుమార్ సింఘాల్

2లో

## కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు

## తగ్గిన కేటాయింపులు..



**క్రైం కౌంటర్ న్యూస్ , ఫిబ్రవరి 01**ఆదివారం ఉదయం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టి 2026-27 కేంద్ర ఆర్థిక బడ్జెట్‌లో ఏపీకి పెద్దగా కేటాయింపులు ఏమి జరగలేదు. కొన్ని జరిగినప్పటికీ గత ఆర్థిక బడ్జెట్‌తో పోల్చుకుంటే ఈ సారి తక్కువగానే ఉన్నాయి. పోలవరం విషయంలో చూసుకుంటే గతేడాది పోల్చుకుంటే ఈ ఏడాది ఆర్థిక బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గాయి. గత ఏడాది బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు రూ. 5,936 కోట్లు కేటాయించగా ఈ సారి బడ్జెట్‌లో మాత్రం కేవలం రూ. 3,320 కోట్ల కేటాయింపులు మాత్రమే జరిగాయి.

2లో

# సత్యమే గెలిచింది..

నాయకుడు చంద్రబాబు అని ఈ తీర్పుతో మరోసారి రుజువైంది. స్కిల్ కేసులో ఆయనకు ఎలాంటి సంబంధంలేదని ఈడీ స్పష్టం చేయడం మా అందరికీ గర్వకారణం. గత ప్రభుత్వం ఎన్ని కక్షపూరిత కుట్రలు చేసినా.. చట్టానికి గౌరవమిచ్చి ధైర్యంగా నిలిచిన నాయకత్వం ఆయనది. విజయవాడ ఏసీబీ కోర్టులో కేసు విత్‌డ్రా కావడం తప్పుడు ఆరోపణలు చేసిన వారికి చెంపపెట్టు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువతకు ఉపాధి కల్పించాలని ఆయన తెచ్చిన స్కిల్ డెవలప్‌మెంట్ ఆలోచనను జగన్ అండ్ కో రాజకీయం చేశారు. అటు ఏపీ సీఐడీ, ఇటు ఈడీ రెండూ ఆయన పాత్రలేదని తేల్చడం చంద్రబాబు పరిపాలనా దక్షతకు నిదర్శనం. ?ఎన్ని కుట్రలు చేసినా, వ్యక్తిగత దూషణలకు దిగినా చివరికి గెలిచేది సత్యమే అని సీఎం చంద్రబాబు నిరూపించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా ఆయన నాయకత్వంలో మేమంతా ముందడుగు వేస్తాం' అని చెప్పారు.

## వికసిత్ భారత్ వైపు ప్రయాణాన్ని వేగవంతం చేసేలా కేంద్ర బడ్జెట్: పవన్ కల్యాణ్

పేర్కొన్నారు. ప్రధాన కేంద్రాలను అనుసంధానించే హై స్పీడ్ రైలు లింక్‌ల అభివృద్ధి ద్వారా.. మౌలిక సదుపాయాల కల్పనతో లాజిస్టిక్స్ ఖర్చులను తగ్గిస్తుందని చెప్పుకొచ్చారు. అలాగే స్థిరమైన రవాణాను ప్రోత్సహిస్తుందని వివరించారు.సీఎం నారా చంద్రబాబు నాయుడు సమర్థవంతమైన నాయకత్వంలో ఏపీకి అరుదైన భూమి కారిడార్లు, తూర్పు తీర పారిశ్రామిక కారిడార్, మెరుగైన ప్రజా మూలధన వ్యయం, మత్స్యకార అభివృద్ధి, తీరప్రాంత లాజిస్టిక్స్‌కు ప్రాధాన్యత ఇచ్చారని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఏపీ వ్యాప్తంగా పెట్టుబడి వృద్ధి, పెద్దఎత్తున ఉపాధి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తాయని తెలిపారు. రాష్ట్రాలకు సాధికారత కల్పించడం, మధ్యతరగతిని బలోపేతం చేయడం ద్వారా స్వావలంబనతో కూడిన భారతదేశాన్ని నిర్మించేందుకు కృషి చేస్తున్నారని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

## కేంద్ర బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు తగ్గిన కేటాయింపులు..

అలాగే గత ఏడాది బడ్జెట్‌ను కేంద్ర జలశక్తిశాఖ 3,017 కోట్ల రూపాయలకు సవరించిగా పోలవరం వాటర్ స్టోరేజి లెవల్ ను 41.15 మీటర్లకు కుదించినట్లు మరోసారి వెల్లడైంది. అలాగే పోలవరం ప్రాజెక్ట్ అథారిటీకి గత ఏడాది 4.32 కోట్ల రూపాయలు కేటాయింపులు జరగ్గా ఈ సారి మాత్రం కేవలం 25 లక్షల రూపాయలు మాత్రమే కేటాయించింది.

ఇక ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్‌లో వివిధ అంతర్జాతీయ బ్యాంకుల అప్పుల ద్వారా కేటాయింపులు జరిగాయి. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్‌ప్రాజెక్టుకు వరల్ట్ బ్యాంక్ నుంచి 432 కోట్ల రూపాయల అప్పు ఇవ్వనుంది. అలాగే ఏపీ జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ప్రాజెక్టుకు జర్మనీ బ్యాంకు నుంచి 155 కోట్ల రూపాయల అప్పు అందనుంది. ఏపీ రోడ్ అండ్ బ్రిడ్జెస్ రీకనస్ట్రక్షన్స్ ప్రాజెక్టుకు ఎన్‌డిబి నుంచి రూ. 350 కోట్ల అప్పు.. ఏపీ రూరల్ రోడ్ ప్రాజెక్టకు ఏఐఐబి నుంచి 500 కోట్ల రూపాయల అప్పులు అందనున్నాయి.

## స్కిల్ కేసులో ఈడీ క్లారిటీ..

ఈ కేసులో ప్రభుత్వం నుంచి 10 శాతం నిధులు తీసుకుని వాటిని షెల్ కంపెనీల ద్వారా మళ్లించి పన్ను ఎగవేతకు పాల్పడ్డారని డిజైన్ టెక్, సిమెన్స్ కంపెనీల అధికారులపై కేసులు నమోదయ్యాయి. వీరిపైనే ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది ఈడీ. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన తర్వాత ప్రభుత్వానికి ఏం సంబంధం ఉంటుందని అప్పట్లోనే టీడీపీ నేతలు ప్రశ్నించిన విషయం తెలిసిందే.

## పసిడి పరుగుకు బ్రేక్

పట్టుకున్నారు. అయితే తాజాగా వాటి ధరలు తగ్గుముఖం పడుతుండడం విశేషం. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర ఆదివారం రూ.1,54,000లుగా ( తులం ధర రూ. 1,79,664 ), 22 క్యారెట్ల పది గ్రాములు రూ. 1,41,500 ( తులం ధర రూ. 1,64,950 )గా ఉంది. కిలో వెండి రూ. 2,88,000లుగా ఉంది. వాటి ధరలు మరింత తగ్గుతాయనే ఆశాభావంతో కొనుగోలుదారులున్నారు. కాగా బంగారం వెండి, ధరలు ఎప్పుడు ఎలా ఉంటాయో కచ్చితంగా చెప్పలేమని వర్తకసంఘం సాలూరు అధ్యక్షుడు సుతాపల్లి వీరవెంకటరావు తెలిపారు.

## టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు..

గుడ్డిగా అమలు చేశారని లేఖలో సిట్ అధికారులు పేర్కొన్నారు. అప్పుడు, ఇప్పుడు టీటీడీ ఈవోగా అనిల్ కుమార్ సింఘాల్, ఆయన తర్వాత వచ్చిన ధర్మారెడ్డి, ఆర్థిక సలహాదారుడు బాలాజీలు విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారని సిట్ అధికారులు లేఖలో ప్రస్తావించారు. ఈ క్రమంలోనే వీరిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిట్ అధికారులు లేఖ రాశారు. దీంతో సిట్ లేఖను ప్రభుత్వం అధ్యయనం చేసి వెంటనే అనిల్ కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు వేసింది.




## అంబటి రాంబాబు ఎస్సీల ఆగ్రహం



**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** క్రోసూరు మండల కేంద్రంలో టిడిపి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుద్దుల యోహాను విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అంబటి వీరంగం ఉద్దేశపూర్వకంగా చేసింది ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు గౌరవమర్యాదలు కీర్తి ప్రతిష్టలు అవకాశం కంటే ఎక్కువ ఉన్నది ప్రజల అభిప్రాయం అలాంటి మేర పర్వతాన్ని వైసీపీ నేత అంబటి రాంబాబు వీధి రౌడీ లాగా వీరంగం చేసింది కాక బ్యానర్లు చంపాలని తన చర్యను అడ్డుకోబోయిన టిడిపి నేతలపై పార్టీ అధినేతపై నోరు పారేసుకోటం అంబటి అజ్ఞానం టిడిపి కార్యకర్తలను నాయకులను గాని వైసీపీ నేతలు నాయకులు కార్యకర్తలు నోరు పారేసుకుంటే రెడ్ బుక్కు ప్రకారంగా తన పని తను చేసుకొని పోద్దని క్రోసూరు మార్కెట్ యార్డ్ దుద్దులయోహాను ఆగ్రహం చెందారు ఇకనుండేనా వైసీపీ నేతలు నాయకులు నోరు పారేసుకునే విధంగా మాట్లాడటం సరైన కాదని మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దుద్దుల యోహాను అన్నారు ఈ కార్యక్రమంలో చిలక చంద్రశేఖర్ గుదేటి ప్రకాశం చిలక సన్నీ దుద్దుల మరిదాస్ దుద్దుల హక్కులు తదితరు నాయకులు పాల్గొన్నారు

## కోమ్మలపాటి శ్రీధర్ లైన్లో ఉంటేనే కార్యకర్తల్లో ఉత్సాహం



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** పల్నాడు జిల్లా మాజీ అధ్యక్షులు, పెదకూరపాడు మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ లైన్లో ఉంటేనే కార్యకర్తల్లో ఉత్సాహం ఉంటుందని బహిరంగంగా పల్నాడు జిల్లా ప్రజలు అంటున్నారు . కొమ్మలపాటి ఏదైనా పదవిలో ఉంటే కార్యకర్తల్లో జోష్ ఉంటుంది . ప్రస్తుతానికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆయనకు ఏ పదవి లేకుండా పక్కన కూర్చోబెట్టటం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు మింగుడు పడట్లేదు . గత సార్వత్రిక ఎన్నికలకు ముందు పెదకూరపాడు నియోజకవర్గంలో శ్రీధర్ కు ఎమ్మెల్సీ ఇస్తానని చంద్రబాబు వాగ్దానం ఇచ్చారు కొమ్మలపాటికి ఎమ్మెల్సీ ఇచ్చిందాకా ఏదో ఒక జిల్లాస్థాయి పదవి ఇచ్చి ఆయనను తెలుగుదేశం పార్టీ అధిష్టానం చంద్రబాబు లోకేష్ కొమ్మలపాటిని ప్రజాక్షేత్రంలో నిలపాలని పల్నాడు జిల్లా ప్రజలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిజంగానే అంటున్నాయి .

## పద్దు పొడుపు!




నిర్మలమ్మ పద్దు మురిపించింది..ఉమ్మడి జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేసేలా పలు ప్రోత్సాహకాలతో మెప్పించింది. తీరప్రాంతాల్లో కొబ్బరి, గంధం చెట్ల ఏర్పాటుకు బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు ప్రక టించడంతో సుదీర్ఘతీర రేఖ కలిగిన ఉమ్మడి జిల్లా తీర ప్రాంతానికి ప్రాధాన్యత లభించనుంది. దేశీయ జల రవా ణాలో ఆధునిక విధానాలకు పెద్దపీట వేస్తూ నిర ?ణయం తీసుకోవడంతో ఉమ్మడిజిల్లాలో బకింగ్‌హాం కాలు వకు మంచిరోజులు రానున్నాయి. సరుకు రవాణా, పర్యా టకరంగ పరంగా పెనుమార్పులకు 3లో

## రాష్ట్రస్థాయిలో పదవి రావడం సంతోషం: సామ్రాజ్యం



**అద్దంకి: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్**

నియోజకవర్గ బిసివై పార్టీ ఇంచార్జ్ మీసాల సామ్రాజ్యం కు రాష్ట్ర పార్టీ కీలక బాధ్యత లభించింది. ఆమెను రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యురాలిగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి ఆదివారం అధికారిక ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ నియామకం పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని కలిగించింది. ఈ సందర్భంగా మీసాల సామ్రాజ్యం మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యత అప్పగించిన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి, బలోపేతమే లక్ష్యంగా పార్టీ రాజ్యాంగం, లక్ష్యాలు, నియమావళిని గౌరవిస్తూ అంతఃకరణ శుద్ధితో పనిచేస్తానని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సభ్యురాలిగా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు బీసీ వర్గాల ఆశయాల సాధనకు నిరంతరం శ్రమిస్తానని సామ్రాజ్యం తెలిపారు. ఈ అవకాశం తనకు మరింత బాధ్యతను పెంచిందని పేర్కొంటూ, పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తానని వెల్లడించారు. ఈ నియామకంతో అద్దంకి నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సామ్రాజ్యానికి శుభాకాంక్షలు తెలిపారు.

## 40 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీనే నమ్ముకున్న వెన్నకి పదవి దక్కదా



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా** : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు పెదకూరపాడు నియోజకవర్గానికి చెందిన వెన్న సాంబశివరెడ్డి గత 40 సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీకి సేవలు చేస్తూ పెదకూరపాడు నియోజకవర్గంలో పల్నాడు జిల్లాలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు . పార్టీ కోసం ఆస్తులన్నీ పోగొట్టుకొని ఉన్న ఆయనను పార్టీ ఏ పదవి ఇవ్వకుండా అగౌరవపరచటం పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు నాయకులకు మరియు పెదకూరపాడు నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు ఆవేదనకు గురిచేస్తుంది . ఇకనైనా చంద్రబాబు లోకేష్ బాబు తెలుగుదేశం పార్టీ అధిష్టానం వెన్నని గుర్తించి ఏదో ఒక పదవి ఇచ్చి గౌరవించాలని పల్నాడు జిల్లా వ్యాప్తంగా ప్రజలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు బలంగా వినిపిస్తున్నాయి .

## అంబటి దిష్టిబొమ్మ దహనం




**కావలి కంచర్ల మల్లికార్జున రావు (క్రైమ్ కౌంటర్ న్యూస్):,**పట్టణంలోనీ బీపీఎస్ సెంటరులో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాలతో టీడీపీ శ్రేణులు ఆదివారం రాస్తారోకో చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్ల మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు. అంబటి దిష్టిబొమ్మ దహనం చేసి ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంబటిని రాజకీయాల నుంచి బర్త్ రఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి ఆర్ఎంపి
## రోడ్లు పై అక్రమ ఆక్రమణలు తొలగించాలి





**క్రోసూరు క్రైమ్ కౌంటర్ పోతుగంటి నాగేశ్వరరావు** రోడ్లు ప్రభుత్వ అధికారులు రహదారులు ప్రభుత్వ హద్దులు వరకు రోడ్డు విస్తీర్ణం కొనసాగించాలి క్రోసూరు మండల కేంద్రంలో నాలుగు ఆరంభి రోడ్లపై షాపులు ఏర్పాటు చేసి పదివేల నుండి 25 వేల వరకు కిరాయికిస్తూ రవాణా శాఖ ఆర్టీసీ బస్సులకు విస్తీర్ణమైన రోడ్డు లేకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు ఆర్ ఎం బి ప్రభుత్వ అధికారులు ముడుపులు తీసుకుంటూ రోడ్డు మరమ్మతులు కోట్ల రూపాయలు పెట్టి ప్రభుత్వం కొనసాగిస్తుంటే ప్రభుత్వ అధికారులు ముడుపులు కోసం రోడ్లపై నుండి సైడ్ కాలవలు డ్రైనేజీ మరమ్మతులు షాపులు వద్ద తూతూ మంత్రంగా చేపించి కోట్లాది రూపాయలను ప్రభుత్వ ధనాన్ని రోడ్లు ప్రజలకు ఉపయోగపడే విధంగా విస్తీర్ణం లేక రోడ్ల పైన షాపులు ఏర్పాటు చేసి వ్యాపారాలు కొనసాగిస్తున్న ప్రభుత్వ రోడ్డు మార్కింగ్ ఇస్తే వారికి అనుకూలంగా రోడ్డు మార్కింగ్ చేసి రోడ్లు మరమ్మతులు కొనసాగిస్తున్నారని కనీసం ఆర్టిసి బస్సు కోసం పది నిమిషాలు 60 సంవత్సరాలు ఉరుదులు గర్భిణీ స్త్రీలు పసిపిల్లలు ప్రయాణం చేస్తూ బస్సు కోసం వెయిటింగ్ లో పది నిమిషాలు కూర్చోవాలన్నా స్థలం లేక నడిరోడ్డు పైన నులిచౌని ప్రయాణం చేయాల్సి వస్తుంది అచ్చంపేట రోడ్డు పిడుగురాళ్ల రోడ్డు అమరావతి రోడ్డు సత్తెనపల్లి రోడ్డు ఇదే పరిస్థితి కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన 10 నిమిషాలు ప్రయాణికులు కూర్చోటానికి స్థలం లేక ప్రయాణికులు ఇబ్బందులు ఫాలో అవుతున్నారని అంటున్నారు

# అంబటి రాంబాబుని కఠినంగా శిక్షించాలి






**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెద్దకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ నేతల ఫిర్యాదు మాజీ మంత్రి అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. మురికి వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబు పై చర్యలు తీసుకోవాలంటూ ఆదివారం పెద్దకూరపాడు లో నిరసన ప్రదర్శన చేశారు. తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పెదకూరపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఎంపై అసభ్య వ్యాఖ్యలు చేసిన అంబటిపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు, సామాజిక సమతుల్యత కాపాడాలంటే ఇలాంటి వ్యాఖ్యలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు కూడా వైసీపీ నాయకుల అసలు స్వరూపాన్ని గుర్తించాలన్నారు.. వైసిపి నేతలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన తప్పిదాలు, అవినీతి, ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే ధైర్యం లేక, దృష్టి మళ్లించేందుకు ఇటువంటి నీచ వ్యాఖ్యలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, బూతుల రాజకీయాలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంఘ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాదెండ్ల కల్పన, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మక్కెన సాగర్, మండల తెలుగు యువత అధ్యక్షులు గల్లా శివ, టిడిపి సీనియర్ నాయకులు మద్దినేని సత్యం, ఎస్సీ సెల్ నాయకులు జంగాల ప్రసాద్ లు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు...

# సింఘాల్‌పై బదిలీ వేటు

**వెంటాడిన ఆరేళ్ల నాటి 'మౌనం'**
**కల్తీ నెయ్యి వ్యవహారంలో చర్యలు**
**అవినీతి ఆరోపణలు లేకున్నా.. అసమర్థత ఫలితంగా**
**'ఔట్'.. ఆయనపై సిట్ నివేదిక**
**ముద్దాడ రవిచంద్రకు అదనపు బాధ్యతలు**
**ఈలోగా వెంకయ్యకు తాత్కాలిక బాధ్యతలు**



**క్రైమ్ కౌంటర్ న్యూస్):** అమరావతి, ఫిబ్రవరి 1 గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్‌పై బదిలీ వేటు పడింది. ఆయన స్థానంలో సీఎం కార్యాలయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేస్తున్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. టీటీడీ చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా రెండోసారి ఈవో పదవి దక్కించుకున్న సింఘాల్‌ను పాత పాపం వెంటాడింది. ఆరేళ్ల క్రితం అంటే.. 2020 ఫిబ్రవరిలో తీసుకున్న ఒక తప్పుడు నిర్ణయం ఇప్పుడు ఆయనను స్వామి వారి సేవకు దూరం చేసింది. రాజకీయ నాయకులు తప్పులు చేస్తుంటే దాన్ని సరిదిద్దాల్సిన బాధ్యత ఐఏఎస్ అధికారులపై ఉంటుంది. తప్పును తప్పు అని చెప్పకపోవడం కూడా తప్పే. సింఘాల్ విషయంలో అదే జరిగింది. అప్పటి టీటీడీ పాలక మండలి నెయ్యి సేకరణ పాలసీని అడ్డగోలుగా మార్చినప్పుడు 'ఇది తప్పు' అని చెప్పడానికి ఆయన సాహసించలేదు. అదే విషయాన్ని సీబీఐ సిట్ ప్రభుత్వానికి నివేదించింది. సింఘాల్ అసమర్థతను స్పష్టంగా ఎత్తి చూపడంతో ప్రభుత్వం ఆయనపై బదిలీ వేటు వేసింది. 2020 ఫిబ్రవరి 29వ తేదీన తీర్మానం 371 ద్వారా నెయ్యి సేకరణ నిబంధనలను పూర్తిగా మార్చేసి, టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా కావడానికి బీజం వేశారు. ఈ వ్యవహారంలో అప్పటి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్ర గురించి కూటమి పక్షం ఎత్తి చూపుతూ వస్తోంది. చైర్మన్‌తో పాటు ఈ తీర్మానం ఆమోదం పొందడానికి కారణమైన ఈవోకు కూడా సమాన బాధ్యత ఉంటుంది. ప్రభుత్వం అన్ని కోణాల్లో పరిశీలించిన తర్వాత సింఘాల్‌పై బదిలీ వేటు వేసింది.

**నాలుగు నెలలకే...**

వాస్తవానికి టీటీడీ చరిత్రలో ఎవరికి దక్కని గౌరవం సింఘాల్‌కు దక్కింది. ఈవో పోస్టులో పని చేసేందుకు చాలా మంది సీనియర్ ఐఏఎస్ అధికారులు ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ కొంత మందికే అవకాశం దక్కుతుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి అయిన సింఘాల్ గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీటీడీ ఈవోగా నియమితులయ్యారు. ఏపీలో ఉన్న ఐఏఎ?సలను కాదని కేంద్ర సర?్వసలో ఉన్న సింఘాల్‌ను ప్రత్యేకంగా పిలిపించి బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ కూడా ఆయనను ఈవోగా కొనసాగించారు. 2020 మార్చి వరకూ ఆయన ఈవోగా కొనసాగారు. 2024లో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర సర్వీసుల్లోకి వెళ్లిన ఆయనను ప్రభుత్వం వెనక్కి పిలిచి మరీ రెండోసారి ఈవోగా నియమించింది. ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆయనకు కర్తవ్యబోధ చేస్తూనే వచ్చింది. కానీ ఇప్పుడు కూడా రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగిపోయారు. టీటీడీ నిబంధనలు అనుకూలించకపోయినా యనమల రామకృష్ణుడికి చెందిన గుడిని టీటీడీ పరిధిలోకి తీసుకోవడం, జంగా కృష్ణమూర్తికి కొండ మీద స్థలం కేటాయించడంతో పాటు అలిపిరి దగ్గర టౌన్‌షిప్ వ్యవహారంలోనూ పాలక మండలి ఏది చెబితే దానికి తలూపారు. ఇంతలో పాత కేసు మళ్లీ తెరపైకి రావడంతో సింఘాల్ మెడకు చుట్టుకుంది. తొలిసారి టీటీడీ ఈవోగా ఐదు సంవత్సరాలా నాలుగు నెలల పాటు పని చేసి రికార్డు సృష్టించి ఆయన రెండోసారి మాత్రం కేవలం నాలుగు నెలలకే టీటీడీ నుంచి బయటకు రావాల్సి వచ్చింది.

**ఇన్‌చార్జి ఈవోగా వెంకయ్య బాధ్యతలు**
**అనిల్‌కుమార్ సింఘాల్‌కు వీడ్కోలు**

టీటీడీ ఇన్‌చార్జి ఈవోగా అదనపు ఈవో వెంకయ్య చౌదరి బాధ్యతలు స్వీకరించారు. ఆదివారం సాయంత్రం ఆలయంలో వెంకయ్య చౌదరికి అనిల్‌కుమార్ సింఘాల్ బాధ్యతలు అప్పగించారు. అనంతరం శ్రీవారిని దర్శించుకుని రంగనాయక మండపానికి సింఘాల్ చేరుకోగా వేదపండితులు ఆశీర్వచనం చేశారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు శ్రీవారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అధికారులు, సిబ్బంది, అర్చకులు అనిల్‌కుమార్ సింఘాల్‌కు వీడ్కోలు పలికారు.

అవకాశం ఏర్పడింది. రిజర్వాయర్లలో చేపల అభివృద్ధికి చర్యలతో ఉమ్మడి జిల్లాలో మూడు రిజర్వాయర్లకు నిధులు పొంగ నున్నా యి. జిల్లాకో బాలికల హాస్టల్ ప్రకటనతో ఉమ్మడి జిల్లా కు నాలుగు దక్కనున్నాయి. ఆయుష్ కేంద్రాల అప్‌గ్రే డేషన్ నిర్ణయంతో ఉమ్మడి జిల్లాలో 15 కేంద్రాలకు లబ్ధి చేకూరనుంది. ఇన్ని మెరుపులున్నా వేతనజీవికి ఈ దఫా బడ్జెట్‌లో నిరాశే మిగిలింది. కొత్తగా పన్ను మినహాయిం పులేవీ లేకపోవడంతో వేతన జీవులు ఉసూరుమన్నారు.

జల రవాణా.. ఓకే..

నిర్మలమ్మ పద్దు మురిపించింది..ఉమ్మడి జిల్లాలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేసేలా పలు ప్రోత్సాహకాలతో మెప్పించింది. తీరప్రాంతాల్లో కొబ్బరి, గంధం చెట్ల ఏర్పాటుకు బడ్జెట్‌లో ప్రోత్సాహకాలు ప్రక టించడంతో సుదీర్ఘతీర రేఖ కలిగిన ఉమ్మడి జిల్లా తీర ప్రాంతానికి ప్రాధాన్యత లభించనుంది. దేశీయ జల రవా ణాలో ఆధునిక విధానాలకు పెద్దపీట వేస్తూ నిర ?ణయం తీసుకోవడంతో ఉమ్మడిజిల్లాలో బకింగ్‌హాం కాలు వకు మంచిరోజులు రానున్నాయి. సరుకు రవాణా, పర్యా టకరంగ పరంగా పెనుమార్పులకు అవకాశం ఏర్పడింది. రిజర్వాయర్లలో చేపల అభివృద్ధికి చర్యలతో ఉమ్మడి జిల్లాలో మూడు రిజర్వాయర్లకు నిధులు పొంగ నున్నా యి. జిల్లాకో బాలికల హాస్టల్ ప్రకటనతో ఉమ్మడి జిల్లా కు నాలుగు దక్కనున్నాయి. ఆయుష్ కేంద్రాల అప్‌గ్రే డేషన్ నిర్ణయంతో ఉమ్మడి జిల్లాలో 15 కేంద్రాలకు లబ్ధి చేకూరనుంది. ఇన్ని మెరుపులున్నా వేతనజీవికి ఈ దఫా బడ్జెట్‌లో నిరాశే మిగిలింది. కొత్తగా పన్ను మినహాయిం పులేవీ లేకపోవడంతో వేతన జీవులు ఉసూరుమన్నారు.

జల రవాణా.. ఓకే..

దేశీయ జలరవాణాకు ఊతం ఇస్తున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాల మీదుగా పయనించే బకింగ్‌హాం కెనాల్‌కు మంచి రోజులు రానున్నాయి. ఒక ప్పుడు ఎంతో ప్రఖ్యాతి చెందిన ఈ కాలువ ద్వారా లక్షల టన్నుల సరుకు రవాణా కారు చౌకగా జరిగేది. కానీ ఆ తర్వాత మూలనపడిపోయింది. అయితే దీన్ని పున రుద్ధరించడానికి తాజా బడ్జెట్ ద్వారా ఊతం లభించనుంది. ఇప్పటికే ఈ మార్గంలో జల రవాణా, పర్యాటక అభివృద్ధికి వీలుగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. గతేడాది నవం బరులో ఇన్‌లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఆఫ్ ఇండియాతో రాష్ట్ర ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఒప్పందం కుదుర్చుకుంది. రూ.80 కోట్లతో కాలువ అభివృద్ధికి అగుడులు వేశాయి. అయితే ఇప్పుడు కేంద్రం బడ్జెట్‌లో జలరవాణా ప్రోత్స హించాలన్న నిర్ణయంతో మరిన్ని నిధులు రానున్నాయి. భవిష్యత్తులో అనేక రాష్ట్రాల నుంచి గోదా వరిపై బియ్యం,బండరాళ్లు, సిమెంట్,బొగ్గు రవాణా జరగడానికి ఆస్కారం ఏర్పడింది.

రిజర్వాయర్లకు కళ..

దేశవ్యాప్తంగా రిజర్వాయర్లలో చేపల అభి వృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు బడ్జెట్ ప్రకటన చేయడంతో ఉమ్మడి జిల్లాలో గోదావరి, ఏలేరు, ముసురుమిల్లి తది తర వాటిలో చేపల అభివృద్ధికి నిధులు రానున్నాయి. ఇప్పటికే ఏలేరు రిజర్వాయరులో చేపల అభివృద్ధికి మత్స్యశాఖ సన్నాహాలు చేస్తోంది. అలాగే జిల్లాకో బాలి కల వసతి గృహం ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాకు నాలుగు వరకు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ బాలి కల వసతి గృహాలు నడుస్తుండగా కేంద్రం కూడా జిల్లాకొకటి ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది.

తీరాన కొబ్బరి..గంధం..

తీరం వెంబడి కొబ్బరి,గంధం చెట్ల పెంప కానికి ప్రోత్సహం ఇవ్వనున్నట్టు బడ్జెట్‌లో ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో 190 కి.మీపైగా ఉన్న తీరప్రాంతానికి చాలా ఉపయోగపడనుంది. కొత్త చెట్లు నాటేం దుకు బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తున్నట్టు ప్రక టించడంతో కొబ్బ రికి దశ తిరిగినట్లే భావించాలి. కోనసీమ, కాకినాడ జిల్లాల్లో తీరం వెంబడి కొబ్బరి,గంధం చెట్లు భారీ గా నాటనున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభు త్వం తీరం వెంబడి గ్రేట్ గ్రీన్ వాల్ కింద కొబ్బరి,సరుగుడు,తాటి చెట్లు నాటా లని నిర్ణయించింది.ఈ కార్యక్రమానికి నిధు లు భారీగా కేంద్రం నుంచి రానున్నాయి.

ఆయుష్‌కు..ఊపిరి

ఆయుష్‌కు పెద్దపీట వేశారు. కొత్త ఆయు ర్వేద ఆసుపత్రులతో పాటు ఇప్పటికే ఉన్న ఆయుష్ కేంద్రాలను అప్‌గ్రేడ్ చేస్తు న్నట్టు బడ్జెట్‌లో ప్రకటించారు. దీంతో ఉమ్మడి జిల్లాలో 15 వరకు ఉన్న కేం ద్రాల రూపురేఖలు మారనున్నాయి. ప్రస్తుతం వీటిలో ఆయుష్ డిస్పెన్సరీ కింద మం దులు, ఓపీ అమలవుతోంది. అప్‌గ్రేడేషన్ అయితే భవనాలు ఆధునికీ కరణ, మం దుల లభ్యత,ఆన్‌లైన్ ఓపీ సదుపాయాలు వస్తాయి.తాజా నిర్ణయంతో త్వరలో పం చకర్మ,యోగా అందుబాటులోకి రానుంది.

వేతనజీవికి అంతే..

ఈ బడ్జెట్‌లో ఆదాయపు పన్ను తగ్గింపు ఉం టుందని వేతనజీవులు ఆశగా ఎదురుచూశారు. తీరా నిర్మలమ్మ పద్దు ఉసూరుమనిపించింది. కొత్త గా పన్ను మినహాయింపులేవీ ప్రతి పాదించకపోవ దంతో వారంతా నిరాశకు గురయ్యారు. కాకపోతే విధాన పరమైన అంశాల్లో కొన్ని ఊరట కలిగించే నిర్ణయాలు ప్రకటించింది. ప్రధానంగా ఐటీఆర్1, ఐటీఆర్ 2 ఫైలింగ్‌కు జూలై 31 వరకు గడువు ప్రకటించారు. 2025లో ప్రతిపాదించిన ఆదాయపు పన్ను చట్టం 20 26 ఏప్రిల్ 1 నుంచి వాస్తవరూపం ధరించనున్నట్టు ప్రకటించారు.

# న్యాయ చట్టాల పైఅవగాహన కార్యక్రమం



**ఉలవపాడు క్రైశీకౌంటర్ ప్రతినిధి,** ఉలవపాడు పోలీసు స్టేషన్ సమీపంలో సీఐ , ఎస్కే అన్వర్ భాషా, స్థానిక ప్రజలకు కొత్త న్యాయం చట్టాలపై అవగాహన ఆదివారం కల్పించారు. కొత్త చట్టాలలో నూతనంగా పొందుపరిచిన న్యాయ సూత్రాల నుగురించి అవగాహన కల్పించారు. ఈ ఎస్ ఐ సుబ్బారావు, సిబ్బంది కార్యక్రమంలో సుమారు 50 మంది స్థానికులు పాల్గొన్నారు.

# సినిమా



## నటసింహం పక్కన సూపర్ స్టార్.

తెలుగు చిత్ర పరిశ్రమ చరిత్రలో కొన్ని కాంబినేషన్లు వింటేనే ఒళ్లు పులకరిస్తుంది. ఒకరు మాస్ మంత్రానికి కేరాఫ్ అడ్రస్, మరొకరు గ్లామర్ అండ్ పర్ఫార్మెన్స్‌కు కేరాఫ్ అడ్రస్. ఆ ఇద్దరు అగ్ర హీరోలు ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే థియేటర్లు దద్దరిల్లిపోవడం ఖాయం. సీనియర్ హీరో ఎన్టీఆర్, ఏఎన్నార్ కాలం నుంచి నేటి తరం రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ వరకు ఎన్నో క్రేజీ మల్టీస్టారర్ సినిమాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. అయితే మనకు తెలియని విషయం ఏంటంటే.. ఒక స్టార్ డైరెక్టర్ తెలుగు తెరపై ఒక అద్భుతాన్ని ఆవిష్కరించాలని చూశారు. నటసింహాన్ని, సూపర్ స్టార్‌ని అన్నదమ్ములుగా చూపిస్తూ ఒక భారీ యాక్షన్ ఫ్యామిలీ డ్రామాను ప్లాన్ చేశారు. ఆ సినిమా గనుక పట్టాలెక్కి ఉంటే టాలీవుడ్ రికార్డులన్నీ గాలిలో కలిసిపోయేవి. ఇంతకీ ఆ క్రేజీ కాంబినేషన్‌ను సెట్ చేయాలని చూసిన ఆ దర్శకుడు ఎవరు? ఆ భారీ ప్రాజెక్ట్ ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుందాం..

బ్లాక్ బస్టర్ కాంబో..

నందమూరి బాలకృష్ణ మాస్ ఇమేజ్‌ను శిఖరాగ్రానికి చేర్చిన దర్శకుల్లో బి.గోపాల్ పేరు ముందు వరుసలో ఉంటుంది. వీరిద్దరి కలయికలో వచ్చిన సినిమాలు టాలీవుడ్ ట్రెండ్‌ను మార్చేశాయి. 'లారీ డ్రైవర్', 'రౌడీ ఇన్‌స్పెక్టర్' నుంచి ఇండస్ట్రీ రికార్డులను తిరగరాసిన 'సమరసింహారెడ్డి', 'నరసింహనాయుడు' వరకు వీరి బాండ్ ఎంతో స్ట్రాంగ్. బాలయ్య బాడీ లాంగ్వేజ్‌కు తగ్గట్టుగా హై ఓల్టేజ్ యాక్షన్ సీన్లను డిజైన్ చేయడంలో గోపాల్ దిట్ట. అయితే 'పల్నాటి బ్రహ్మనాయుడు' పరాజయం పాలవ్వడంపై ఆయన ఇప్పటికీ బాధపడుతుంటారు. అయినప్పటికీ బాలయ్యతో ఆయనకున్న అనుబంధం విడదీయలేనిది.

మరోవైపు సూపర్ స్టార్ మహేష్ బాబుతో బి.గోపాల్ 'వంశీ' అనే సినిమా చేశారు. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా ఆశించిన విజయం సాధించకపోయినా, మహేష్ వ్యక్తిగత జీవితంలో ఇది చాలా ప్రత్యేకం. ఈ సినిమా షూటింగ్ సమయంలోనే హీరోయిన్ నమ్రతా శిరోద్కర్, మహేష్ మధ్య ప్రేమ చిగురించింది. అది కాస్తా పెళ్లి వరకు వెళ్లి నేడు వారు ఒక అద్భుతమైన జంటగా నిలిచారు. మహేష్ కెరీర్‌లో ఈ సినిమా ఒక ముఖ్యమైన మలుపు అని చెప్పవచ్చు. ఈ సినిమా తర్వాత మళ్ళీ గోపాల్‌తో మహేష్ పనిచేయలేదు.

మిస్సయిన మల్టీస్టారర్

బాలయ్య, మహేష్ బాబు.. ఈ ఇద్దరు స్టార్లతో ఒకే సినిమాలో మల్టీస్టారర్ ప్లాన్ చేశారు బి.గోపాల్. అన్నదమ్ముల మధ్య ఉండే సెంటిమెంట్, దానికి తోడు పవర్ ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఒక అద్భుతమైన కథను సిద్ధం చేసుకున్నారట. బాలయ్య అన్నగా, మహేష్ బాబు తమ్ముడిగా నటిస్తే థియేటర్లలో పూనకాలు రావడం ఖాయమని ఆయన నమ్మారు. దీని కోసం ఎంతో ప్రయత్నించినప్పటికీ, కొన్ని కారణాల వల్ల ఆ కాంబినేషన్ సెట్ కాలేదు. ఒకవేళ ఈ సినిమా వచ్చి ఉంటే 'సీతమ్మవాకిట్లో సిరిమల్లె చెట్టు' కంటే ముందే ఒక బిగ్గెస్ట్ మల్టీస్టారర్ రికార్డుల్లో నిలిచిపోయేది.

ప్రస్తుతం బాలయ్య బాబు వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. 65 ఏళ్ల వయసులో కూడా కుర్ర హీరోలకు పోటీనిస్తూ బ్యాక్ టు బ్యాక్ హిట్లు అందుకుంటున్నారు. రీసెంట్‌గా వచ్చిన 'అఖండ' పర్వాలేదనిపించినా, ఆయన జోరు మాత్రం తగ్గలేదు. ఇక మహేష్ బాబు విషయానికి వస్తే.. రాజమౌళి దర్శకత్వంలో 'వారణాసి' అనే పాన్ వరల్డ్ సినిమాతో బిజీగా ఉన్నారు. రుద్ర అనే పవర్ ఫుల్ పాత్రలో మహేష్ నటిస్తుండగా, గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తోంది. 2027లో రాబోతున్న ఈ సినిమాపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య, మహేష్ బాబు ఒకే సినిమాలో కనిపిస్తే చూడాలని ఇప్పటికీ కోట్లాది మంది అభిమానులు కోరుకుంటున్నారు. బి.గోపాల్ కన్న ఆ కల ఎప్పటికైనా నిజమవుతుందో లేదో కాలమే నిర్ణయించాలి.





## అసలు రోజుకు ఎన్ని కప్పుల కాఫీ తాగాలి?

కాఫీని మితంగా తాగడం వల్ల శరీరానికి ఔషధంలా పనిచేస్తుంది. కాఫీలోని కెఫిన్ మెదడును ఉత్తేజపరుస్తుంది. మగతను దూరంగా ఉంచుతుంది. కాఫీని మితంగా తాగడం వల్ల గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది. కాఫీ కాలేయం నుంచి విషాన్ని బయటకు పంపి, కొవ్వు కాలేయ సమస్యను తగ్గిస్తుంది. కాఫీ శరీరంలో జీవక్రియ వేగాన్ని పెంచుతుంది. ఇది కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. పరిశోధన ప్రకారం బ్లాక్ కాఫీ టైప్ 2 డయాబెటిస్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం రోజుకు 2 కప్పుల కాఫీ తాగడం సురక్షితం. ఆరోగ్యకరమైన వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ కెఫిన్ తీసుకోకూడదు. ఒక కప్పు కాఫీలో దాదాపు 100 మిల్లీగ్రాముల కెఫిన్ ఉంటుంది. కాబట్టి ఒక రోజులో రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగవచ్చు.

అయితే ఇందుకు భిన్నంగా రోజుకు 4-5 కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగితే అది తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుంది. అధికంగా కాఫీ తాగడం వల్ల చేతులు, కాళ్ళు నిరంతరం వణకడం లేదా చిరాకు వంటి సమస్యలను కలిగిస్తుంది. అలాగే కెఫిన్ రక్తపోటులో అకస్మాత్తుగా పెరుగుదలకు కారణమవుతుంది. దానితో పాటు, కాఫీ వల్ల కలిగే అతిపెద్ద సమస్య రాత్రి సమయానికి నిద్రపోలేకపోవడం. అలాగే కాఫీ కడుపు రుగ్మతలకు కారణమవుతుంది. ఎక్కువ కాఫీ పిత్తాన్ని పెంచుతుంది. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాఫీ తాగడం చాలా ప్రభావవంతంగా ఉంటుంది. కానీ సాయంత్రం 4 గంటల తర్వాత కాఫీ తాగకపోవడమే మంచిది. కాఫీలోని కెఫిన్ శరీరంలో 12 గంటలకు పైగా ఉంటుంది. మీరు ఒకవేళ సాయంత్రం సమయంలో కాఫీ తాగితే, అది రాత్రి నిద్రకు భంగం కలిగిస్తుంది. దీని వల్ల మీకు మరుసటి రోజు మొత్తం అలసిపోయినట్లు అనిపిస్తుంది.

గమనిక: ఇక్కడ అందించిన సమాచారం సాధారణ అవగాహన కోసం మాత్రమే. మేము వాటిని నిర్ధారించడం లేదు. అధిక సమాచారం కోసం వైద్య నిపుణుడిని సంప్రదించండి.



## రోజులో ఒక వ్యక్తి ఎంత నెయ్యి, నూనె తీసుకోవాలి?

నెయ్యి, నూనె లేకుండా భారతీయ ఆహారం అసంపూర్ణంగా భావిస్తారు. ఈ రెండూ భారతీయ ఆహారంలో అత్యంత ముఖ్యమైన భాగాలుగా పరిగణిస్తారు. భారతీయ వంటశాలలలో నెయ్యి, నూనె రెండూ మూడు భోజనాలలో ఉపయోగిస్తారు. ప్రతి ఇంట్లో వంట కోసం నూనెను ఉపయోగిస్తారు. రోటీ, కూరగాయలు, పప్పులకు కూడా నెయ్యిని కలుపుతారు. కొంతకాలం పాటు వాణిజ్య నెయ్యిని హానికరమని ప్రజలు భావిస్తారు. కానీ ఇంట్లో తయారుచేసిన దేశీ నెయ్యి చాలా ఆరోగ్యకరమైనదని ప్రజలు భావిస్తారు. దానిని వారి ఆహారంలో విస్తృతంగా ఉపయోగిస్తారు.గురుగ్రామ్‌లోని మేదాంత హాస్పిటల్‌లోని ఇంటర్వెన్షనల్ కార్డియాలజీ డాక్టర్ ప్రవీణ్ చంద్ర ఇటీవలి ఇంటర్వ్యూలో, భారతీయులు ఎంత నెయ్యి, ఎంత నూనె తీసుకోవాలో వివరించారు. అలాగే గుండె ఆరోగ్యానికి మంచిదా కాదా అని కూడా వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన నెయ్యి, నూనె పరిమాణం గురించి చర్చించారు. సాధారణంగా భారతీయ సాంప్రదాయంలో నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకుంటారని, పుట్టినరోజు, వివాహం లేదా ఒక కార్యక్రమాల్లో వీటి వాడకం ఎక్కువగా ఉంటుందన్నారు. గతంలో ప్రత్యేక సందర్భాలలో సంవత్సరానికి ఐదు నుండి ఆరు సార్లు మాత్రమే వేయించిన ఆహారాన్ని తినేవారు. ఇతర రోజులలో, ప్రజలు సాత్విక లేదా పచ్చి ఆహారాన్ని తినేవారు. నెయ్యి, నూనెలను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండె జబ్బులు పెరిగిపోయాయని అన్నారు.

నూనె, నెయ్యి గుండె ఆరోగ్యానికి మంచిదా?

దేశీ నెయ్యి, కూరగాయల నూనె మంచివని, కానీ అవి హైడ్రోజనేటెడ్ కాకపోతే మాత్రమే అని డాక్టర్ వివరించారు. ఏదైనా నూనెను హైడ్రోజనేషన్ చేయడం వల్ల ధాన్యంలా, తెల్లగా మారుతుంది. ఇది అనారోగ్యకరమైనది.

ఒక రోజులో ఒకరు ఎంత నెయ్యి తినవచ్చు?

డాక్టర్ ప్రవీణ్ చంద్ర ప్రకారం, మీరు రోజంతా 1 నుండి 2 టీస్పూన్ల నెయ్యిని తీసుకోవచ్చు. ఉదాహరణకు ఒక టీస్పూన్ నెయ్యి, ఒక టీస్పూన్ నూనె. కూరగాయల నూనెలు ఆరోగ్యకరమైనవిగా పరిగణిస్తారు. కానీ జంతువుల కొవ్వుతో తయారు చేసిన నూనెలు హానికరమైనవి. ఎందుకంటే అవి అధిక మొత్తంలో సంతృప్త కొవ్వును కలిగి ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను పెంచే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని తెలిపారు.

గుండెపోటు మరణ గణాంకాలు:

గుండెపోటు కేసులు పెరుగుతున్న రేటు చాలా ఆందోళనకరంగా ఉంది. 2022లో నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (చీజ=దీ) భారతదేశంలో గుండెపోటు మరణాలపై డేటాను నివేదించింది. 70 శాతం గుండెపోటు మరణాలు 30 -- 60 సంవత్సరాల మధ్య సంభవించాయని పేర్కొంది. 2022లో, 32,457 మరణాలు సంభవించాయని నివేదికలు చెబుతున్నాయి.

## పాక్ బుద్ధి మారదు..

అండర్-19 వరల్డ్ కప్ 2026లో భాగంగా భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఒక అనూహ్య ఘటన చోటుచేసుకుంది. పాకిస్థాన్ మాజీ కెప్టెన్, ప్రస్తుత అండర్-19 జట్టు మెంటార్ సర్ఫరాజ్ అహ్మద్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. లైవ్ మ్యాచ్ జరుగుతుండగా డ్రెస్సింగ్ రూమ్ పరిసరాల్లో ఆయన మొబైల్ ఫోన్ వాడుతున్న ఫోటో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఐసీసీ సీరియస్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

అండర్-19 ప్రపంచకప్ సూపర్-6 దశలో భారత్, పాకిస్థాన్ జట్లు తలపడ్డాయి. ఈ మ్యాచ్ కేవలం ఆటపరంగానే కాకుండా, మైదానం వెలుపల జరిగిన కొన్ని పరిణామాల వల్ల కూడా వార్తల్లో నిలిచింది. పాక్ జట్టుకు మెంటార్‌గా ఉన్న సర్ఫరాజ్ అహ్మద్, మ్యాచ్ మధ్యలో మొబైల్ ఫోన్ వాడుతూ కెమెరా కంటికి చిక్కారు. అంతర్జాతీయ క్రికెట్ నిబంధనల ప్రకారం.. మ్యాచ్ జరుగుతున్న సమయంలో క్రీడాకారులు లేదా కోచింగ్ సిబ్బంది ఎవరూ కూడా కమ్యూనికేషన్ పరికరాలను (ఫోన్లు, ఐప్యాడ్లు) ఉపయోగించకూడదు. ఈ ఫోటో వైరల్ అవ్వడంతో అసలు సర్ఫరాజ్ కు ఫోన్ వాడే అనుమతి ఎవరు ఇచ్చారు? అంటూ నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

క్రికెట్‌లో అనే నిబంధన చాలా కఠినంగా ఉంటుంది. మైదానంలోని డ్రెస్సింగ్ రూమ్, డగౌట్, అంపైర్ల గదులు, భోజన ప్రాంతాలన్నీ ఈ పరిధిలోకి వస్తాయి. ఈ ప్రదేశాల్లోకి ప్రవేశించాలంటే ప్రత్యేకమైన అక్రిడిటేషన్ కార్డు ఉండాలి. ముఖ్యంగా అవినీతి నిరోధక శాఖ పర్యవేక్షణలో ఉండే ఈ ఏరియాలో మొబైల్ ఫోన్ల వాడకం పూర్తిగా నిషేధం. ఒకవేళ అత్యవసర పరిస్థితి ఉంటే, ఐసీసీ అధికారుల అనుమతితో మాత్రమే ల్యాండ్‌లైన్ ఉపయోగించాలి. సర్ఫరాజ్ అహ్మద్ నేరుగా మొబైల్ వాడుతూ కనిపించడం ఐసీసీ యాంటీ కరప్షన్ కోడ్ కింద నేరంగా పరిగణించబడే అవకాశం ఉంది.గతంలో కూడా ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు ఐసీసీ కఠిన చర్యలు తీసుకుంది. సర్ఫరాజ్ వంటి సీనియర్ ఆటగాడు ఇలాంటి తప్పు చేయడం ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డును ఇరకాటంలో నెట్టింది. కొందరు సోషల్ మీడియా యూజర్లు దీనిని మ్యాచ్ ఫిక్సింగ్ కోణంలో కూడా విమర్శిస్తున్నారు, అయితే అది నిరూపితం కాలేదు. కానీ, నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ సర్ఫరాజ్‌కు భారీ జరిమానా విధించడంతో పాటు, కొన్ని మ్యాచ్‌ల పాటు నిషేధం విధించే అవకాశం కూడా ఉంది. ఐసీసీ ఈ విషయంపై విచారణ చేపట్టినట్లు సమాచారం.



## వరల్డ్ కప్ లో అదిరిపోయే ట్విస్ట్.

ఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికలుగా ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ 2026కు ముందే క్రికెట్ ప్రపంచంలో పెను ప్రకంపనలు మొదలయ్యాయి. ఈ మెగా టోర్నీలో తమ జట్టు పాల్గొంటుందని ప్రకటించిన పాకిస్థాన్ ప్రభుత్వం, ఫిబ్రవరి 15న కొలంబోలో టీమిండియాతో జరగాల్సిన హై వోల్టేజ్ మ్యాచ్‌ను మాత్రం బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించి అందరినీ షాక్‌కు గురిచేసింది. ఈ నిర్ణయం వెనుక రాజకీయ కారణాలతో పాటు ఐసీసీపై నిరసన కూడా ఉన్నట్లు తెలుస్తోంది.

టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి కేవలం కొద్ది రోజుల ముందే పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం క్రికెట్ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. భారత కాలమానం ప్రకారం ఆదివారం మధ్యాహ్నం పాక్ ప్రభుత్వం అధికారికంగా ఒక ప్రకటన విడుదల చేసింది. దాని ప్రకారం.. పాకిస్థాన్ క్రికెట్ జట్టు శ్రీలంకలో జరిగే గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లన్నీ ఆడుతుంది కానీ, ఫిబ్రవరి 15న టీమిండియాతో జరిగే మ్యాచ్‌లో మాత్రం ఫీల్డ్‌లోకి అడుగుపెట్టదు. దీనికి ప్రధాన కారణం ఐసీసీ ఇటీవల తీసుకున్న ఒక నిర్ణయం. భద్రతా కారణాల దృష్ట్యా భారత్ లో తమ మ్యాచ్‌లు ఆడలేమని బంగ్లాదేశ్ మొండికేయగా, ఐసీసీ వారిని టోర్నీ నుంచి తొలగించి స్కాట్లాండ్‌ను చేర్చుకుంది. ఈ విషయంలో బంగ్లాదేశ్‌కు మద్దతుగా పాక్ ఈ బహిష్కరణ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

ఈ నిర్ణయం వల్ల పాకిస్థాన్‌కు భారీగా పాయింట్ల నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం.. ఒక జట్టు మ్యాచ్ ఆడటానికి నిరాకరిస్తే, ఆ మ్యాచ్‌ను ఓటమిగా పరిగణిస్తారు. తద్వారా భారత్‌కు కష్టపడకుండానే రెండు పాయింట్లు లభిస్తాయి. అయితే ఇక్కడ అసలు నష్టం పాయింట్ల కంటే ఆర్థికపరంగానే ఎక్కువగా ఉంటుంది. భారత్ పాక్ మ్యాచ్ అంటే ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల ఆదాయం వస్తుంది. బ్రాడ్‌కాస్టర్లు మరియు స్పాన్సర్లు ఈ ఒక్క మ్యాచ్ కోసమే కోట్లాది రూపాయలు కుమ్మరిస్తారు. పాక్ గనుక ఈ మ్యాచ్ ఆడకపోతే ఐసీసీకి దాదాపు 38 మిలియన్ డాలర్ల (సుమారు రూ.315 కోట్లు) మేర నష్టం వాటిల్లుతుందని అంచనా.

మరోవైపు, ఈ బహిష్కరణ వల్ల పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి రావచ్చు. ఐసీసీ నుంచి వచ్చే వార్షిక ఆదాయ వాటాను నిలిపివేయడం లేదా భవిష్యత్తులో పాక్ వేదికగా జరిగే టోర్నీలపై నిషేధం విధించే అవకాశం ఉందని క్రీడా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే పాక్ కెప్టెన్ సల్మాన్ ఆగా, బృందం శ్రీలంకకు బయలుదేరడానికి సిద్ధంగా ఉన్నారు. మరి చివరి నిమిషంలో ఐసీసీ మంతనాలు జరిపి పాక్ ప్రభుత్వాన్ని ఒప్పిస్తుందా? లేక ఈసారి భారత్-పాక్ మధ్య జరిగే మజాను ఫ్యాన్స్ మిస్ అవ్వాల్సిందేనా? అనేది వేచి చూడాలి.




Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.